# నారగుట్టపై క్రషర్ అనుమతులు రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

కంపెనీ లాభాల కోసం ప్రజల్ని బలి చేస్తారా?
క్రషర్ కు అనుమతిస్తే ప్రజాగ్రహం తప్పదు
పంట పొలాలు పచ్చని ప్రకృతి ధ్వంసం చేసే క్రషర్ అనుమతి రద్దు చేయాలి
స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రజల అభిప్రాయాన్ని గౌరవించాలి
కంపెనీ యాజమాన్యం ప్రజల జీవితాలతో చెలగాటమాడొద్దు
క్రషర్ కు వ్యతిరేకంగా నిలబడిన ప్రజలకు జేజేలు
సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



**మన తొలివెలుగు భువనగిరి రూరల్ ప్రతినిధి కే. నాగమణి (2026 జులై 28) :** యాదాద్రి జిల్లా భువనగిరి మండలంలోని గౌస్ నగర్ తుక్కాపూర్, ఎర్రంబెల్లి నమాత్ పల్లి గ్రామాల మధ్యన గల 119, 139 సర్వేనెంబర్ లో నారగుట్టపై క్రషర్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ, ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని కోరుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఎం అఖిలపక్షాలు, ప్రజలు రైతులు, వృత్తిదారులు నారగుట్టపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ప్రజల నుంచి వస్తున్న ఒత్తిడిని గమనించిన ప్రభుత్వం ఆర్కే స్టోన్ క్రషర్ మైనింగ్ పై ప్రజాభిప్రాయ సేకరణను తాత్కాలికంగా సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ.. నారగుట్టపై క్రషర్ అనుమతిని రద్దు చేసే వరకు పోరాటం ఆగదని, కంపెనీ లాభాల కోసం ప్రజల్ని బలి చేస్తారా..? అని ప్రశ్నించారు. క్రషర్ కు అనుమతిస్తే ప్రజల నుండి తీవ్రమైన ప్రజాగ్రహాన్ని ఎదుర్కోవడం తప్పదని హెచ్చరించారు. పంట పొలాలు పచ్చని ప్రకృతిని ధ్వంసం చేసే క్రషర్ అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా నారగుట్టపై క్రషర్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడం తో పాటు నమాత్ పల్లి, ఎర్రంబల్లి, గౌస్ నగర్ తుక్కాపూర్ గ్రామాలలో ప్రజల నుండి నిరసన కార్యక్రమాలు వ్యక్తం చేయడంతో పాటు గ్రామాలలో సంతకాల సేకరణ గ్రామపంచాయతీలతో తీర్మానం, బైక్ ర్యాలీలు నిర్వహించి ప్రజల్ని చైతన్య పరచడం జరిగిందన్నారు. అనంతరం ఆయా గ్రామాలకు సంబంధించిన సర్పంచులు ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు పేదలు నారగుట్టపై క్రషర్ ను రద్దు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రజా ఆందోళన చూసిన ప్రభుత్వం మంగళవారం నిర్వహించాల్సిన ప్రజాభిప్రాయ సేకరణను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఇది సమిష్టిగా ఆయా గ్రామాల ప్రజలందరి విజయమని పేర్కొన్నారు .స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రజల అభిప్రాయాన్ని గౌరవించాలని, కంపెనీ యాజమాన్యం, ప్రజల జీవితాలతో చెలగాటమాడొద్దని కోరారు. నారగుట్టపై క్రషర్ కు వ్యతిరేకంగా నిలబడిన ప్రజలందరికీ జేజేలు తెలిపారు. భవిష్యత్తులో క్రషర్ ఏర్పాటు కై ఎలాంటి ప్రయత్నాలు చేసిన అడ్డుకుంటామని ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలని కోరారు. నారగుట్టపై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, నారగుట్ట క్రషర్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ దయ్యాల నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు, గడ్డం వెంకటేష్, సీపీఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, గౌస్ నగర్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు రాగిర్ బాలరాజు, నల్ల మాస కృష్ణ గౌడ్ వార్డు మెంబర్, పిఏసిఎస్ చందుపట్ల డైరెక్టర్ గౌస్ నగర్ మాజీ ఉపసర్పంచ్ పాక వెంకటేష్ యాదవ్, తుక్కాపురం గ్రామ రైతులు బొంబాయి వెంకటేష్, గుండెబోయిన దానయ్య జనగాం మల్లేష్, ఎర్రంబల్లి గ్రామ వార్డు మెంబర్లు గడ్డల నరేష్,. గొర్ల శ్రీను, గొర్ల నరేష్ , నమాత్ పల్లి రైతులు జిట్టా అంజిరెడ్డి, గౌడ సంఘం నమాత్ పల్లి అధ్యక్షులు బత్తిని కుమార్, గౌస్ నగర్ రైతులు పిసాటి భీమ్ రెడ్డి, పాక జహంగీర్ చీరిక సుదర్శన్ రెడ్డి, నల్ల మాస నాదం, గొర్ల మహేందర్, గుండు హరినాథ్ రెడ్డి, గడసందుల వెంకటేష్, శ్రీను, నగేష్ పల్లెర్ల శంకర్, గడ్డల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్వమత సామరస్యం, పరస్పర గౌరవం, సోదరభావానికి ప్రతీకగా నిలిచే ఇజ్తేమా





**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** జల్ పల్లి సర్కిల్, షాహీన్ నగర్ లోని మర్కజ్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన ఇజ్తేమా మహాసభలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు , మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి , మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలను ఆప్యాయంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేసి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం, ప్రజల సుఖసంతోషాల కోసం దువా (ప్రార్థనలు) చేశారు. సభలో భాగంగా ముస్లిం మత పెద్దలు దైవచింతన, ప్రార్థనలు, సోదరభావం గురించి ఇస్లామిక్ ప్రవచనాలను అందించారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన ముస్లిం సోదరులు, మత పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యూసుఫ్ పటేల్, షేక్ అప్జల్, శంషుద్దీన్, మన్సూర్ అలీ, హుస్సేన్, బర్కత్ అలీ , అబ్దుల్లా బిన్ గాలిబ్, ఫర్హాన్ రాజ్, ముస్లిం నేతలు పాల్గొన్నారు.

## ఫ్లై ఓవర్ల కింద విద్యుద్ సబ్ స్టేషన్లు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ఫ్లై ఓవర్స్ కింద ఉన్న ఖాళీ స్థలాలలో సబ్ స్టేషన్ నిర్మాణాలను చేపట్టనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఎస్పీడీసీఎల్ ఇంజనీర్లు ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. హైదరాబాద్ వీఎస్టీ స్టీల్ బ్రిడ్జ్ కింద ఏర్పాటు చేయనున్న సబ్ స్టేషన్ స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఛైర్మెన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫ్లై ఓవర్స్ స్ట్రక్చర్ కు ఎలాంటి హాని కలుగకుండా సబ్ స్టేషన్ నిర్మాణం చేపడుతామన్నారు. వీటి నిర్మాణాల వల్ల ఉన్న సబ్ స్టేషన్ లపై లోడ్ తగ్గడంతో పాటు , కొత్త కనెక్షన్ లకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. నగరంలో ఐదు చోట్ల ఫ్లై ఓవర్ కింద స్థలాలను గుర్తించామని , త్వరలో అక్కడ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడతామని ఆయన వివరించారు.

## కుత్బుల్లాపూర్ లో చైన్ స్నాచింగ్

**మేడ్చల్** కుత్బుల్లాపూర్ లో చైన్ స్నాచింగ్ జరిగింది. స్నాచర్ ఒక వృద్ధురాలి మెడలో నుంచి మూడు తులాల చైన్ లాక్కెళ్లాడు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిగిలోని హెచ్ఏఎల్ కాలనీ లో చైన్ స్నాచింగ్ జరిగింది. ఇంటిముందు కూర్చున్న వృద్ధురాలు వెంకమ్మ(80) మెడలో నుండి 3తులాల గొలుసునుదుండగుడు లాక్కెళ్లాడు. కాలనీ వాసులు చైన్ స్నాచర్ ను వెంబడించి పట్టుకుని దేహశుద్ధి చేసారు. చైన్ స్నాచింగ్ చేసిన బైక్ ను వదిలి కాలనీవాసుల నుండి నిందితుడు తప్పించుకు పారిపోయాడు. ..

## జల్ పల్లి సర్కిల్ ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తా





**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** జల్ పల్లి సర్కిల్ ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని మాజీ కౌన్సిలర్ బుడుమాల యాదగిరి అన్నారు. బెస్ట్ కౌన్సిలర్ జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా మాజీ కౌన్సిలర్ బుడుమాల యాదగిరి జల్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకట్రావు ను మున్సిపల్ అధికారులను, సిబ్బందిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. జల్ పల్లి గ్రామానికి చెందిన బుడుమాల యాదగిరి గతంలో 16వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా కౌన్సిలర్ గా ఎన్నికై ప్రజాసే వలో గుర్తింపు పొందారు. ముఖ్యంగా కరోనా కాలంలో గ్రామ ప్రజలకు విశేష సేవలు అందించినందుకు నేషనల్ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జూలై 26న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ చేతుల మీదుగా బెస్ట్ కౌన్సిలర్ జాతీయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తానన్నారు. భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం అందే విధంగా, సొంతిల్లు లేకుండా ఏ నిరుపేద ఉండకూడదని, ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం తరపున ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు యంజాల సురేష్, యంజాల సుదర్శన్, వై. రామారావు, వై. మహేందర్, వై. నరసింహ, ప్రసన్న కుమార్ , దూడల సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని యువకుడు అదృశ్యం

కుటుంబ సభ్యుల ఆందోళన




**మన తొలివెలుగు చాంద్రాయణగుట్ట ప్రతినిధి శైలేష్ కుమార్ (2026 జులై 28) :** శాలీబండా పోలీస్ స్టేషన్ పరిధిలోని మిస్రిగంజ్, చున్నికి బట్టి ప్రాంతానికి చెందిన మొహమ్మద్ ఆరిఫ్ ఖాన్ (24) అనే యువకుడు గత నాలుగు రోజులుగా కనిపించకుండా పోయాడనీ అతని సోదరుడు మహమ్మద్ ఆసిఫ్ అలీ ఖాన్ కుటుంబ సభ్యులు శాలిబండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మొహమ్మద్ ఆరిఫ్ ఖాన్ మానసికంగా కొంత ఇబ్బందితో బాధపడుతున్నాడనీ మాట్లాడలేడని తెలిపారు. ఈ నెల 21న రాత్రి 9 గంటల సమయంలో అరీఫ్ ఖాన్ ఇంటి నుండి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడని, చుట్టు పక్కల బస్తీలు ఎంత వెతికిన, ఎవ్వరిని అడిగినా ప్రయోజనం లేకపోవడంతో, బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో శాలిబండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆకుపచ్చ రంగు టీ షార్ట్, నల్లరంగు జీన్స్ షార్ట్, ఎత్తు 5'7 అంగుళాలు, నల్ల రంగు జుట్టు, కలిగి ఉంటాడని, కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎవరికైనా ఈ యువకుడి ఆచూకీ తెలిస్తే పీఎస్ కి గానీ 8712661294 లేదా ఎస్.ఐ ఏ ప్రేమ్ కుమార్ 8712549745 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు కోరారు.

## ఓటు మన భవిష్యత్తు



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** ఓటు మన భవిష్యత్తు అని ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి సంతకం చేసి బీఎల్ కు అంద చేయాలని డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలో డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలో డివిజన్ అధ్యక్షుడు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో గడప గడపకు తిరిగి ఎస్ ఐ ఆర్ ఓటర్ సవరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పర్యవేక్షించిన ఆయన ఓటర్లకు ఎమ్యూనిరేషన్ పత్రాలు అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఈ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో పాల్గొని తమ తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని అన్నారు. బి ఎల్ వో లను సంప్రదించి వారి వద్ద ఉన్న అప్లికేషన్ ఫారాలను తీసుకొని వాటిలో వివరాలు నింపి వారికి అందజేసినట్లయితే వారు అప్లికేషన్ ను దాని వివరాలను వెబ్ సైట్ లో పెట్టడం జరుగుతుందన్నారు. ఫారం సమర్పించిన వారి పేర్లు ముసాయిదా అనంతరం తుది ఓటరు జాబితాలో ఉంటాయని తప్పకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కు విషయంలో అప్రమత్తంగా ఉండి బీ ఎల్ ఓ ల ద్వారా దానిని నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ డివిజన్ ఎస్.ఐ.ఆర్ ఇంచార్జ్ నవారు మల్లారెడ్డి, బీ.ఎల్.ఓ లతో కలిసి డాక్టర్స్ కాలనీ డివిజన్ బీ.ఏల్.ఓ లు కలిసారు.

## ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జల్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకట్రావు తెలిపారు. జల్ పల్లి సర్కిల్ 65వ డివిజన్ శ్రీరాం కాలనీ గవర్నమెంట్ స్కూల్లో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటర్లు నింపిన ఫారాలను తిరిగి స్వీకరిస్తున్నారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫారాల పంపిణీ, స్వీకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి ఇవ్వాలని ఇస్తేనే ఓటు హక్కు భద్రంగా ఉంటుందని తెలిపారు. బీఎల్‌వోలు సేకరించిన ఫారాలను ఎప్పటికప్పుడు డిజిటలైజ్ చేయాలని, డిజిటలైజేషన్ ప్రక్రియను ఆపరేటర్లు అత్యంత అప్రమత్తంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కెంచే లక్ష్మీనారాయణ, నాయకులు యంజాల అర్జున్, నాగార్జున, సూపర్వైజర్ బుడమాల కుమార్, బీఎల్ఏ, బీఎల్ఓ లు పాల్గొన్నారు

## ఫాంపాండ్ తో భూగర్భ జలాలు పెంపు



**మన తొలివెలుగు ఇబ్రహీంపట్నం ప్రతినిధి సిహెచ్ రాజు :** ఫాంపాండ్ తో భూగర్భ జలాలు పెరుగుతాయని ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణమాచారి అన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని మాల్ సర్పంచ్ బెల్లి అశోక్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. గ్రామసభకు ముఖ్య అతిథిగా టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణమాచారి హాజరయ్యారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణంలో సర్పంచ్ తో కలిసి మొక్కలను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంటి ముందు తప్పనిసరిగా ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. దీంతో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. గ్రామంలోని ఖాళీ ప్రదేశాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు మొక్కలను నాటాలని చెప్పారు. దోమలు, ఈగల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ , కారోబార్ చెల్లి ప్రవీణ్ , ఉప సర్పంచ్ కొండాపురం మల్లమ్మ , ఫీల్డ్ అసిస్టెంట్ బట్టు మమత ,వార్డ్ మెంబర్లు పోలమోని రామలింగం , కడమంచి రాజు , తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గానికి ఘన సత్కారం



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్** మోత్కూర్ చేనేత సహకార సంఘం ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షురాలు మంచే పద్మ గోవర్ధన్, కార్యదర్శి మహేశ్వరం మధుసూదన్‌లతో పాటు డైరెక్టర్లు ఎలగందుల సుజాత, పెండెం రాజారాం, జోగు మచ్చగిరి, జల్ది రవిలను మంగళవారం శాలువాలతో ఘనంగా సత్కరించారు.చేనేత కార్మికుల సంక్షేమానికి, సంఘం అభివృద్ధికి నూతన పాలకవర్గం అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు జంగ శ్రీను, మాజీ మార్కెట్ చైర్మన్లు కొణతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, దాసరి తిరుమలేష్, కూరెళ్ల పరమేష్, దబ్బెటి శైలజ, మంచే గోవర్ధన్, బయ్యని పిచ్చయ్య, సామ పద్మారెడ్డి, చేతరాశి వెంకన్న, అన్నందాస్ విద్యాసాగర్, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, మొరిగాల వెంకన్న, ఎలగందుల అమరేందర్, బందెల శ్రీను, మొరిగాల శీను, కొణతం మహేందర్ రెడ్డి, పొన్నెబోయిన మచ్చగిరి, చుక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుర్తింపు కోసం పోలీసుల విజ్ఞప్తి



**మన తొలివెలుగు గోషామహల్ ప్రతినిధి శంకర్షణ (2026 జులై 28) :** ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన శాలిబండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సుమారు 52 నుండి 55 సంవత్సరాల వయసు గల ఆ వ్యక్తి బిచ్చగాడిలా కనిపిస్తున్నాడనీ, అతని ఎత్తు సుమారు 5.2 అడుగులు, నలుపు–తెలుపు కలిసిన జుట్టు ఉందని, కొంతకాలంగా ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి వివరాలు, గుర్తింపు తెలియాల్సిందని వివరించారు. ఎవరికైనా ఆ వ్యక్తి గురించి సమాచారం తెలిస్తే లేదా గుర్తించగలిగితే వెంటనే శాలిబండ పోలీస్ స్టేషన్ లో గాని ఉస్మానియా జనరల్ ఆసుపత్రి అధికారులను గాని సంప్రదించాలని అడ్మిన్ ఎస్ఐ షేక్ అస్లం కోరారు.

## జగ్జీవన్ రామ్ భవనం రిపేర్లకు అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రిల్స్ కోసం నిధులు మంజూరు చేయాలి




**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (2026 జులై 28) :** జగ్జీవన్ రాం భవనం వద్ద పలు రిపేర్లు, మౌలిక సదుపాయాల కోసం 7 లక్షల 75 వేల రూపాయలు, అలాగే అంబేద్కర్ విగ్రహం వద్ద ఒక ఫ్లెక్సీ హోర్డింగ్ వల్ల ఈ మధ్య ధ్వంసమైన గ్రిల్స్ మరియు మార్బుల్స్ ని వెంటనే కొత్తవి వేయించేలా చర్యలు తీసుకోవాలని కమిషనరు, చైర్ పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణికి కౌన్సిలర్లు, దళిత గిరిజన సంఘాల నాయకులు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పిసిసి డెలిగేట్ రవికుమార్, కౌన్సిలర్లు జాలిగం విఘ్నేష్, పోలిశెట్టి అనిల్ కుమార్, బొంతల నర్సింహా, పాశం అమరనాథ్, బండారు స్వర్ణలత, బర్రె సంఘవి కరుణాకర్, పచ్చల జగన్, నాకోటి నగేష్, నాయకులు ఇటుకల దేవేందర్, కూతాడి సురేష్, కానుకుంట్ల రమేష్ కోటి, సురూపంగ చందు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చడంలో కీలక పాత్ర పోషించిన ఎస్. జైపాల్ రెడ్డి

**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ




పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి గారి 7వ వర్ధంతి సందర్భంగా స్మారక చిహ్నం వద్ద స్ఫూర్తి స్థల్ లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆ మహనీయునికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష నెరవేరడంలో కీలక పాత్ర పోషించారని, కేంద్ర మంత్రిగా వివిధ శాఖల్లో ఆయన అందించిన సేవలు, దేశాభివృద్ధి పట్ల చూపిన నిబద్ధత, ప్రజా సమస్యలపై ఆయనకున్న లోతైన అవగాహన ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ప్రజా సేవా స్ఫూర్తి, రాజకీయ విలువలు, ప్రజా హితానికి అంకితమైన వారి జీవితం భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## పోలీసులేమో ఇలా.. సామాన్యులకే నిబంధనలా..!



**మన తొలివెలుగు చాంద్రాయణగుట్ట ప్రతినిధి శైలేష్ కుమార్ (2026 జులై 28) :** డ్యూటీలో ఉన్న ఓ పోలీస్ కానిస్టేబుల్ తలకు హెల్మెట్ ధరించకుండా నిబంధనలను అతిక్రమించి ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో పోలీసులేమో ఇలా.. సామాన్యులకే నిబంధనలా..! ముందు మీరు రూల్స్ పాటించండి.. అప్పుడే ప్రజలు కూడా ఫాలో అవుతారు.. చట్టం అందరికీ ఒకటే ఉండాలి, నిబంధనలు అమలు చేయాల్సిన బాధ్యత గల వారే వాటిని ఉల్లంఘిస్తే, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలకు విలువ ఉండదు అంటూ నేటిజన్ లు కామెంట్ రూపంలో ప్రశ్నిస్తున్నారు.

## బోనాల మహోత్సవానికి డిప్యూటీ చైర్మన్ కు ఆహ్వానం



**మన తొలివెలుగు తెలంగాణ బ్యూరో ప్రతినిధి (2026 జులై 28) :** శ్రీ మహంకాళి నల్ల పోచమ్మ మురాద్ మహల్ గౌలిపుర దేవాలయ కమిటీ సభ్యులు మంగళవారం శాసనమండలి డిప్యూటీ చైర్మన్ గా బాధ్యత నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ప్రభుత్వం తరఫున శ్రీ మహంకాళి నల్ల పోచమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం 2026 ఆగస్ట్ 9వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు నిర్వహించబడుతున్నందున తమ విలువైన సమయాన్ని కేటాయించి విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు మీపై ఉండాలని కోరుకున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్యాం ప్రమోద్, సత్యనారాయణ, మణికంఠ శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బోనాల గటం ఊరేగింపు మార్గంలో డీసీపీ కిరణ్ కరే ప్రభాకర్ తనిఖీ

భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశం



**మన తొలివెలుగు చాంద్రాయణగుట్ట ప్రతినిధి శైలేష్ కుమార్ (2026 జులై 28) :** బోనాల పండుగ సందర్భంగా చార్మినార్ జోన్ డీసీపీ శ్రీ కిరణ్ కరే ప్రభాకర్ ఆదివారం జరుగనున్న గటం ఊరేగింపు మార్గాన్ని పరిశీలించారు. ముందుగా డీసీపీ కాశీ విశ్వనాథ్ ఆలయం లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం లాల్ దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి దర్శనం చేసుకున్నారు. అనంతరం డీసీపీ కాశీ విశ్వనాథ్ ఆలయం నుండి లాల్ దర్వాజా మహంకాళి ఆలయం వరకు ఉన్న గటం ఊరేగింపు మార్గాన్ని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఆలయాల వద్ద క్యూ లైన్ నిర్వహణ, వీఐపీల రాకపోకలు, బ్యారికేడ్లు, సీసీ కెమెరాల ఏర్పాటు, అంబులెన్స్, ఫైర్ సిబ్బంది మరియు పండుగకు సంబంధించిన ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా, సజావుగా, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జరుపుకోవాలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తగిన బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ ఆటంకాలు లేకుండా చూడాలని పోలీసులకు సూచించారు. మహిళలు, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఉండాలని సంబంధిత అన్ని విభాగాల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఛత్రినాకా ఏసీపీ చంద్రశేఖర్, ఇన్స్పెక్టర్ ఎస్. కోటేశ్వరరావు, మొఘల్పురా ఇన్స్పెక్టర్ సి. శ్రీనుతో పాటు ఛత్రినాక, మొఘల్పురా పోలీస్ స్టేషన్ల సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి వర్ధంతి పలువురు నేతల నివాళులు



**మన తొలివెలుగు చాంద్రాయణగుట్ట ప్రతినిధి శైలేష్ కుమార్ (2026 జులై 28) :** తెలంగాణ రాష్ట్రం గర్వించదగ్గ నేత, మాజీ కేంద్ర మంత్రి ఎస్. జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పలువురు నేతలు, అభిమానులు నివాళులు అర్పించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, చక్కటి వాక్చాతుర్యం, సూటి మాటలతో ప్రజల గుండెల్లో నిలిచిన జైపాల్ రెడ్డి పార్లమెంటులో తన ప్రసంగాలతో అందరి మన్ననలు పొందారు. కేంద్ర మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా వివిధ హోదాల్లో ప్రజా సేవ చేశారు. ఆయన వర్ధంతి సందర్భంగా రాజకీయ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ఆదర్శాలు, విలువలు మాకు ఎప్పటికీ స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ మరియు పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పాత బస్తీకి చెందిన సీనియర్ నాయకులు రాజు యాదవ్ తదితరులు హాజరై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన సర్పంచ్ అలివేలు మంగ శ్రీనివాస్





**మన తొలివెలుగు, భువనగిరి రూరల్ ప్రతినిధి కే. నాగమణి (2026 జులై 28) :** ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని గూడూరు గ్రామ సర్పంచ్ అలివేలు మంగ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం వన మహోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరు గ్రామంలో మొక్కలు నాటి గ్రామ ప్రజలకు మొక్కలు పంచి వన మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించినప్పుడే వన మహోత్సవానికి సార్థకత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు రాముడి కుమార్ రెడ్డి, తరుపునూరి అశ్విని బాలరాజ్ గౌడ్, దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్, కసగోని అరుణ సత్యం గౌడ్, అంకర్ల శ్రీనివాస్, బింగి లావణ్య రమేష్, దొనకొండ శ్రీరాములు, గ్రామ కార్యదర్శి ఎం.డి నజీర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు దొనకొండ శ్రీనివాస్, గొల్ల కొండ అనిత మహేష్, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ల పరిష్కారానికై జిల్లా కలెక్టర్ కు వినతి



**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (2026 జులై 28) :** గ్రామపంచాయతీలలో ఉప సర్పంచుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు ఉప సర్పంచులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సూరకంటి శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధీరవత్ రవి నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. గ్రామాల్లో సర్పంచ్‌లతో సమానంగా శ్రమిస్తున్న ఉప సర్పంచుల హక్కులను, అధికారాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉప సర్పంచుల పాత్రను నామమాత్రం చేయకుండా, వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేని పక్షంలో రాష్ట్రస్థాయిలో ఆందోళనలను ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాల ఉప సర్పంచులు, ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు.

## భరోసా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్



**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (2026జులై 28)** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో నిర్వహిస్తున్న విజిటర్స్ రిజిస్టర్, లాగ్ బుక్స్, కౌన్సిలింగ్ రికార్డులను ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు. ఇప్పటి వరకు బాధితులకు అందించిన కౌన్సిలింగ్ వివరాలు, నమోదు అయిన కేసుల పురోగతి గురించి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. భరోసా కేంద్రానికి వచ్చే బాధితులకు సకాలంలో అవసరమైన సేవలు మరియు పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందించాలని సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు. బాధితులతో ఆప్యాయంగా మాట్లాడుతూ, వారికి ధైర్యం కల్పించేలా కౌన్సిలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. మహిళలు, పిల్లల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కేంద్రానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం అధికారులు, సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

